ప్రజల మాట ప్రగతి బాట

మేడ్చల్ నియోజకవర్గం

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, అక్టోబర్ 10 : ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండగా ముందుకు సాగుతున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంభీపూర్‌రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ఆయా సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చారు. కాగా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వెంటనే పరిష్కరించేలా తగు చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

## డీఎంఅండ్‌హెచ్‌వోగా డా.రఘునాథ్‌స్వామి బాధ్యతల స్వీకరణ



అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 10: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా డా.రఘునాథ్‌స్వామి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని మర్యాదకపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

## అక్రమ మద్యం విక్రేతలు రిమాండ్

**ఘట్‌కేసర్ రూరల్:** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి కథనం ప్రకారం...పోచారం పంచాయతీ పరిధిలోని సద్భావన టౌన్‌షిప్ వెనకాల నివాసం ఉంటున్న ఆముదాల వెంకటేశ్, అన్నోజిగూడలో నివాసం ఉంటున్న నానావత్ అశోక్ అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారంతో పోలీసులు దాడి చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరి నిందితులను రిమాండ్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

**శామీర్‌పేట, అక్టోబర్ 10 :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు, వివిధ పార్టీల నేతలు, అభ్యర్థులు నిబంధనలు పాటించాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకుడు పి.తిరుమలేశ్ సూచించారు. ఈ మేరకు ఆయన ప్రకటనలో సూచించారు. అధికార పార్టీ నేతలు పార్టీ పనులకు పాలన యంత్రాంగాన్ని వినియోగించుకోకూడదన్నారు. సెక్యూరిటీ వాహనాల్లోనూ మూడు కంటే ఎక్కువ వాడితే ఎన్నికల వ్యయం కింద సంబంధిత పార్టీ చూపించాలి. షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి ఎన్నికల వ్యయం అమల్లోకి వస్తుంది. పత్రికల్లో ప్రకటనలు ఇచ్చే ముందు దానికి సంబంధించిన సీడీని ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన కమిటీకి చూపించి, అనుమంతి పొందాలి. ఎన్నికల నియమావళి వెలువడ్డాక ఎలాంటి గ్రాంట్లు, చెల్లింపులు చేయకూడదు. శంకుస్థాపనలు చేయకూడదు. రహదారుల నిర్మాణం, తాగునీటి వసతులపై హామీలు ఇవ్వకూడదు. అభ్యర్థులు వ్యక్తిగత జీవిత విషయాలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించకూడదు. సభలు, సమావేశాలు, ర్యాలీలకు సంబంధింత రిటర్నింగ్ అధికారి చే అనుమతి తీసుకోవాలి, లౌడ్ స్పీకర్లు ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకే ప్రచారానికి వినియోగించాలి. రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లినట్లైతే సరైన ఆధారాలు చూపించకపోతే సీజ్ చేయడం జరుగుతుంది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బులు, మద్యం,బహుమతులు ఇచ్చి ప్రోత్సహించరాదు. పోలింగ్ రోజున అభ్యర్థులు కాని వారి తరపున ఎవరైనా పోలింగ్ స్టేషన్ నుంచి 100 మీటర్ల లోపు ప్రచారం నిర్వహించకూడదు.

## తుర్కపల్లి కూలిన పెంకుటిళ్లు



తమను ఆదుకోవాలని వేడుకుంటున్న ఇంటి యజమాని, కుటుంబసభ్యులు

**శామీర్‌పేట, అక్టోబర్ 10:** తుర్కపల్లిలో పెంకుటిళ్లు కూలింది. శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన గుర్రాల సత్తమ్మ పెద్ద కొడుకు నర్సింహ, కోడలు లక్ష్మీబాయి, చిన్నకొడుకు గణేశ్ కోడులు మంగమ్మలతో పాటు 6 మంది మనవడ్లు, మనవరాళ్లు ఉన్నారు. కూలిపని చేస్తూ గ్రామంలో తనకున్న పెంకుటింట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా పెంకుటిళ్లు శిథిలావస్థకు చేరడంతో ఇంటిపై కవర్ కప్పి జీవిస్తున్నారు.మంగళవారం ఇల్లుపై పెంకులతో పాటు గోడలు కూలిపోయాయి. దీంతో నర్సింహకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. తమ ఇల్లు కూలిపోవడంతో ప్రభుత్వ నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసినట్లు బాధిత కుటుంబీకులు తెలిపారు.

## ఎన్నికల కోడ్‌తో చర్యల్లో యంత్రాంగం




గోడలపై రాతలు చెరిపేస్తున్న కుత్బుల్లాపూర్ మున్సిపల్ సిబ్బంది

ఎన్నికల కోడ్ రాక ముందే నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ, ప్రైవే టు గోడలపై నేతల పేరిట రాతలు వెలిశా యి. పలువురు పార్టీల నేత లు తమ ఉనికి కోసం ఫ్లెక్సీలు సైతం ఏర్పాటు చేసుకున్నారు. కోడ్ అమలులోకి రావడంతో మున్సిపల్ సిబ్బంది వాటిని తొలగిస్తున్నారు. నర్సాపూర్ ప్రధాన రహదారి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయ సమీపంతోపాటు కొంపల్లి, నిజాంపేట్, దుండిగల్ ప్రాంతాల్లో ఆయా మున్సిపాలిటీల సిబ్బంది పనుల్లో నిమగ్నమయ్యారు. పలువురు జాతీయ నేతలు మినహా, పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా ఎన్నికల అధికారులు నియమించిన పర్యవేక్షణాధికారులు స్థానిక యంత్రాంగంతో సమన్వయం చేస్తూ పరిశీలన చేపడుతున్నారు.

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 10 : రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. ఆయా విభాగాల అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది పని చేస్తున్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఠాణాల వారీగా తనిఖీలు ముమ్మరం చేశారు. నగదు, తాయిలాలు రవాణా నిరోధానికి తాత్కాలిక చెక్‌పాయింట్లు ఏర్పాటు చేసి ప్రత్యేక బృందాలతో తనిఖీ సాగిస్తున్నారు. తగిన ఆధారాలు, పత్రాలు లేకుండా రూ.50వేలకు మించి నగదు తరలించడంపై ఆంక్షలున్నాయి.

## టౌన్‌ప్లానింగ్ అధికారి వేధింపులపై ఫిర్యాదు

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 10: గాజులరామారం సర్కిల్ టీపీఓ సునీతబాయిపై జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ అధికారులకు మంగళ వారం ఫిర్యాదు చేశారు. జగద్గిరిగుట్టలో పలు నిర్మాణంలో ఉన్న భవనాల వద్ద ఆమె చర్యల పేరిట భయపెడుతున్నట్టు పేర్కొన్నారు. విలేకరుల పేరుతో చలామణి అవుతున్న కొందరితో కలిసి ఆమె వసూళ్లకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. మంగళవారం జగద్గిరిగుట్టకు చెందిన ఆకులసంగీతలక్ష్మి అనే బాధితురాలి వద్ద నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. ఈ విషయమై జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయం, పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు చెప్పా రు. పేదలతో బలవంతంగా డబ్బులు వసూలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.జగద్గిరిగుట్ట, గాజులరామారం ప్రాంతాల్లో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది వ్యవహారశైలిపై ఇటీవల ఆరోపణలు గుప్పుమంటున్నాయి.



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పార్టీ శ్రేణుల సమక్షంలో పుట్టినరోజు జరుపుకుంటున్న జీడిమెట్ల డివిజన్ వార్డు మెంబర్, బ్యాంకుకాలనీ అధ్యక్షులు సుధాకర్‌గౌడ్ – *కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10*

## ఎన్నికల నియమావళి అమలుకు చర్యలు

**మేడ్చల్, అక్టోబర్10(నమస్తే తెలంగాణ):** ఎన్నికల నియమావళి అమలకు జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టింది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24గంటల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును అనుసరించి వ్యహరిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ స్థలాల్లో 146 వాల్ రైటింగ్, పోస్టర్స్ 1,658 బ్యానర్లు 1,659, ఇతర చోట్లలో 97 తొలగించినట్లు కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.

## మౌలిక వసతుల కల్పన దిశగా చర్యలు



కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణకు వినతిపత్రాన్ని అందిస్తున్న స్థానికులు

దుండిగల్, అక్టోబర్ 10 : ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన దిశగా తగు చర్యలు తీసుకుంటున్నామని దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీవాసులు మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా మౌలిక వసతుల కల్పన కోసం వచ్చిన వినతిపత్రాలను అందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**జవహర్‌నగర్, అక్టోబర్ 10:** కార్పొరేషన్‌లోని 7వ డివిజన్‌కు చెందిన ఎండీ ఖాజాబి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ మెట్టు ఆశాకుమారికి స్పందిచి డివిజన్ అధ్యక్షుడు మెట్టు వెంకన్న ద్వారా బాధిత కుటుంబానికి మంగళవారం రూ. 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబాజీ, భిక్షపతి, దామోదర్‌రెడ్డి, మాల కొండయ్య, రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు

### అభివృద్ధి.. సంక్షేమం

## పథకాలను ప్రజలకు వివరించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 10 : కూకట్‌పల్లిలో ప్రతి ఇంటికి వెళ్లి... ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో జరిగిన అభివృద్ధి పనులు... పేదలకు అందిన సంక్షేమ పథకాలను వివరించాలని... రానున్న అసెంబ్లి ఎన్నికలో మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ గెలుపుకోసం కృషి చేయాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం సాయంత్రం కూకట్‌పల్లి శేషాద్రినగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నేతలలో కార్పొరేటర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే కూకట్‌పల్లి ప్రాంతం కనీవిని ఎరుగని రితీలో అభివృద్ధిని సాధించిందన్నారు.ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్,బీజేపీ పార్టీల నేతల ఆరోపనలను ఖండిస్తూ...తోమ్మిదేండ్ల కాలంలో జరిగిన సంక్షేమం,అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు.